**Government City College (A)**
**Hyderabad-500002**
**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

# REPORT ON PAATA NA CHIRUNAMA SERIES-2021-22

| | |
|---|---|
| Department | **Telugu** |
| Date & Title | **1. 10.07.2021-Series 1**<br>**2. 14.08.2021 -Series 2**<br>**3. 18.09.2021–Series 3** |
| Resource Persons | **Suddala Ashok Teja**<br>**Jaya Raju**<br>**Ambati Venkanna** |
| Summary | The work of Peoples' Poet in modern literature and the creative role played by them is most inspiring. Song is one of the most powerful literary forms. There was not enough discussion on the songs of public poets. If one understands the intensity of the songs of the popular poets, the supreme purpose of literature will be realized.<br>Poets have played a historic role in promoting the goals of social movements through song. Our cultural uniqueness can be understood through the songs by popular poets. Traces of the native Telugu language can be found in the songs of peoples' poets. The styles of folk literature and trends of oral literature can be better understood by listening to them. With the objective to inculcate this kind of awareness among the students, Department of Telugu organized a series of webinars with the title 'Paata Na Chirunama' (Song is my address).<br>In this program, a invited poet will explain the origin of his song, the message of the song, the influence on him. Due to this, the students will be more aware of the historical, social and political aspects that affect them along with literary and linguistic features.<br>**Series-I-Guest Poet Suddala Ashok Teja**<br>Renowned public poet, singer, film lyricist, national award winner Suddala Ashok Teja was invited as a Guest in the Series-1. Ashok Teja said that he started writing poetry with the inspiration of his father Suddala Hanumantu and the Sociocultural Movement in his childhood. He sang his songs and has explained the influence of the popular movements of the last four decades. He analyzed the message in the film lyrics written by him for films. Dr. P. Bala Bhaskar, Principal presided over the programme. Dr.R.Sita Rama Rao, Asst. Prof of Telugu, SR & BGNR Govt. Arts & Science College, Khammam has graced the occasion as Guest of Honour and appreciated the initiative of the department. |

| | |
|---|---|
| | **Series-II-Guest Poet Jayaraju**<br>Jayaraju shared the memories of his first steps as a poet from the experiences in his childhood where he has suffered from caste discrimination. As an employee in coal mines, and leading the union his experiences has led him to write songs.<br>He said that every individual should be responsible in the protection of environment and sand the songs written by him on the occasion. He also sang the songs written by him with the inspiration from Social philosopher Karl Marx and Dr. Ambedkar. He urged students to be respectful towards parents and sang his songs about mother and father. Jayaraju's lecture which was a combination of song and speech was informative for the students. Audience from two Telugu states and abroad participated in the webinar. Dr.Belli Yadaiah, Asst. Professor of Telugu, GDC, Ramannapet has graced the occasion as Guest of Honour and has given a note on the literature of the guest.<br>**Series-III-Guest Poet Ambati Venkanna**<br>Renowned poet and singer Ambati Venkanna was invited as Guest in the 'Paata Na Chirunama' Series-III. Ambati Venkanna explained about the uniqueness of song in literature and how song is a mirror of public life in the context of the Telangana movement. He sang the songs he had written and analyzed the literary and cultural values of those songs. Through his songs, Ambati Venkanna has portrayed the unique conditions of Nalgonda district in his songs. Dr.Thandu Krishnaiah Asst. Prof. of Telugu, Nagarjuna College has graced the occasion as Guest of Honour and explained the importance of song. Dr. Bala Bhaskar, Principal has chaired the sessions. Dr. J. Neeraja coordinated the webinars and Dr. Koyi Koteswara Rao, HoD, Mrs. Avadhanam Sujatha, Mrs. Anantha Lakshmi, Mrs. Katherine, Mrs. Ajmira Sujatha, Dr. Kamala Sudharani and other faculty participated in the webinars. |
| **Students Participated** | **Series-I-275; Series-II-248; Series-III-52** |

**Government City College (A)**
**Hyderabad-500002**
**(Affiliated to Osmania University)**
**Accredited with B++ Grade by NAAC**
https://gdcts.cgg.gov.in/charminar.edu

# పాట నా చిరునామా

## అంతర్జాల ధారావాహిక కార్యక్రమం

**సదస్సు లక్ష్యం:**

ఆధునిక సాహిత్యంలో ప్రజా వాగ్గేయ కారుల కృషి , వారు నిర్వహించిన సృజనపరమైన పాత్ర అత్యంత స్ఫూర్తిదాయకమైనది. సాహిత్య ప్రక్రియల్లో పాట అత్యంత శక్తి వంతమైనది. ప్రజా కవుల పాటల మీద జరగాల్సినంత చర్చ జరగలేదు. ప్రజా కవుల పాటల్లోని విస్తృతిని అర్థం చేసుకుంటే సాహిత్య యొక్క పరమ ప్రయోజనం తెలుస్తుంది.

సామాజిక ఉద్యమాల లక్ష్యాలను పాట ద్వారా ప్రచారం చేయడంలో ప్రజాకవులు చారిత్రాత్మకమైన పాత్ర పోషించారు. ప్రజాకవుల పాటలను పరిశీలిస్తే మన సాంస్కృతిక విశిష్టత అర్థమవుతుంది. సజీవమైన తెలుగు భాషా ఆనవాళ్లు ప్రజా కవుల పాటల్లో దొరుకుతాయి. మన జానపద సాహిత్య తీరుతెన్నులు అవగతమవుతాయి. మౌఖిక సాహిత్య పోకడ అర్థమవుతుంది. తెలంగాణ భాషాసౌందర్యం అర్థమవుతుంది. ఈ రకమైన అవగాహన విద్యార్థుల్లో కలిగించాలనే ఆశయంతో ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ 'పాట నా చిరునామా' అనే ధారావాహిక కార్యక్రమం నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో ఒక ప్రజాకవి తన పాట ఆవిర్భావ విశేషాలను, పాటలోని సందేశాన్ని, తన మీద ఉన్న ప్రభావాన్ని, ఏ ఏ ఉద్యమాలు నేపథ్యంలో ఏ పాటలు రాసింది తానే ఆయా పాటలను ఆలపిస్తూ వివరిస్తాడు. ఇందువల్ల విద్యార్థులకు సాహిత్య, భాషా విశేషాలతో పాటు వాటిని ప్రభావితం చేసే చారిత్రక,సామజిక, రాజకీయ అంశాలపై కూడా మరింత అవగాహన ఏర్పడుతుంది.

**10.07.2021-వక్త: అశోక్ తేజ**

ప్రముఖ ప్రజా కవి, గాయకులు, సినిమా కవి, జాతీయ పురస్కార గ్రహీత సుద్దాల అశోక్ తేజ పాట నా చిరునామా కార్యక్రమంలో వక్తగా పాల్గొన్నారు. అశోక్ తేజ తన తండ్రి సుద్దాల హనుమంతు స్ఫూర్తితో తాను కవిత్వంలోకి అడుగు పెట్టానని, బాల్యంలో తన మీద వున్న సాహిత్య సాంస్కృతిక ప్రభావాన్ని వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా జరిగిన ప్రజా ఉద్యమాల నేపథ్యంలో తాను రచించిన పాటలను, వాటిలోని సాహిత్య సామాజిక విలువలను రాగరంజితంగా వివరించారు. తాను రాసిన సినిమా పాటల్లోని సందేశాన్ని విశ్లేషించారు. పాట ఆవిర్భావ వికాసాన్ని తెలియజేస్తూ శ్రామిక వర్గ దృష్టితో రాసిన పాటల ప్రత్యేకతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా పి.బాల భాస్కర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. సభలో డా.సీతారాం, సహాయ ఆచార్యులు, ఎస్ ఆర్. బిజిఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కాలేజి, గౌరవ అతిథిగా పాల్గొన్నారు. తెలుగు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమం విద్యార్థి కేంద్రకంగా ఉందని ప్రశంసించారు. సహాయ ఆచార్యులు డా.నీరజ సమన్వయ కర్తగా వ్యవహరించారు. డా.కోయి కోటేశ్వర రావు వందన సమర్పణ జేశారు.

**14.08.2021-వక్త: జయరాజు**

జయరాజు తన బాల్యంలో తాను అనుభవించిన వర్గ, కుల వివక్షల ఆధారంగా తాను నేర్చుకున్న సామాజిక అనుభవాల లో నుండి కవిగా తొలి అడుగులు వేశానని వివరించారు. సింగరేణి కార్మిక వర్గ నాయకునిగా ప్రజా ఉద్యామాలతో తనకున్న సంబంధ బాంధవ్యాల కేంద్రంగా తాను రాసిన పాటలను ఆలపించారు. ఆ పాటల్లోని సాంస్కృతిక విలువలను వివరించారు.

విద్యార్థులకు, ప్రతి పౌరుడికి పర్యావరణ ఎరుక అత్యవసరమని తెలియజేస్తూ ఆ దృష్టితో తాను రాసిన పర్యావరణ పాటలను సందర్భానుసారంగా పాడి వినిపించారు. ప్రపంచ సామాజిక తత్త్వ వేత్త లైన కారల్ మార్క్స్, డా అంబేడ్కర్ స్ఫూర్తితో తాను రాసిన పాటలను పాడి వినిపించారు. విద్యార్థులకు కుటుంబసంబంధాల ఆవశ్యకతను వివరించి అమ్మా, నాన్నల గురించి తాను రాసిన పాటలను పాడి వినిపించారు. పాట, మాటల కలయికతో సాగిన జయరాజు ఉపన్యాసం విద్యార్థులకు విజ్ఞానదాయకంగా ఉంది. జూమ్ వేదిక గా సాగిన పాట నా చిరునామా కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి, విదేశాలనుండి శ్రోతలు హాజరయ్యారు.

**18.09.2021-వక్త: అంబటి వెంకన్న**

ప్రముఖ ప్రజాకవి, గాయకులు అంబటి వెంకన్న 'పాట నా చిరునామా' ధారావాహిక కార్యక్రానికి వక్తగా హాజరయ్యారు. అంబటి వెంకన్న సాహిత్యంలో పాట విశిష్టత గురించి, ప్రజా జీవితానికి పాట ఏ విధంగా దర్పణంగా నిలుస్తుందో వివరించారు. తెలంగాణ ఉద్యమం సందర్భంలో తాను రాసిన పాటలను ఆలపించడంతో పాటు ఆ పాటల్లోని సాహిత్య సాంస్కృతిక విలువలను విశ్లేషించారు. నల్లగొండ జిల్లాలోని ప్రత్యేకమైన పరిస్థితులను తన పాటల్లో చిత్రించిన తీరును అంబటి వెంకన్న తన పాటల ద్వారా వినిపించారు. కళాశాల విద్యార్థులతో పాటు ఇతర కళాశాలల విద్యార్థులు, నల్లగొండ సాహితీ మిత్రులు ఈ అంతర్జాల కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణలోని జీవన స్థితి గతులను, వివిధ కులవృత్తులకు సంబంధించిన బహుజనుల బతుకువెతలను అర్థం చేసుకోవడానికి వెంకన్న పాట, మాట కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడిందని విద్యార్థులు తమ స్పందనను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.బాల భాస్కర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నాగార్జున కాలేజీలో సహాయ ఆచార్యులుగా సేవలందిస్తున్న డా.తండు కృష్ణయ్య వెంకన్న పాట ప్రాధాన్యత గురించి వివరించారు. డా. జె. నీరజ ఈ వెబినార్లను సమన్వయం చేయగా, తెలుగు శాఖ అధ్యక్షులు డా.కోయి కోటేశ్వర రావు, శ్రీమతి అవధానం సుజాత, శ్రీమతి అనంత లక్ష్మి, శ్రీమతి కేధరీన, శ్రీమతి అజ్మీరా సుజాత, డా.కమల సుధారాణి అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సిటీ కళాశాల (A), నయాపూల్, హైదరాబాదు

# పాట నా చిరునామా

ప్రజాకవుల మాట-పాట

ముఖ్య అతిథి



**శ్రీ సుద్దాల అశోక్ తేజ**

జాతీయ పురస్కార గ్రహీత, ప్రజాకవి

10.07.2021

ఉ.11.00 గం

281 858 9873

223344

**అధ్యక్షులు**

**డా.పి.బాల భాస్కర్,**

ప్రిన్సిపాల్, ప్రభుత్వ సిటీ కళాశాల (A)

పాలక మండలి సభ్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం

**ఆత్మీయ అతిథి**

**డా.విప్లవ దత్ శుక్లా**

వైస్ ప్రిన్సిపాల్,

ప్రభుత్వ సిటీ కళాశాల (A)



**గౌరవ అతిథి**

**డా.ఆర్.సీతారాం**

సహాయ ఆచార్యులు,

SR&BGNR GASC, ఖమ్మం

పాలక మండలి సభ్యులు,

కాకతీయ విశ్వవిద్యాలయం

**నిర్వహణ**

**తెలుగు శాఖ**

సమన్వయం

డా.కోయి కోటేశ్వర రావు

డా.జె.నీరజ

సహకారం


ఏ.సుజాత

ఎన్.అనంత లక్ష్మి


బి.కేథరీన

సుజాత అజ్మీర

డా.పి.కమలా సుధారాణి




# Suddala Ashok Teja addressing the students



# Press Coverage


## 'పాట నా చిరునామా'-సుద్దాల అశోక్‌తేజ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్:ప్రజల చరిత్ర, సాంస్కృతిక జీవనం పాటల్లో నిక్షిప్తమై ఉందని ప్రముఖ సినీగేయ రచయిత సుద్దాల అశోక్‌తేజఅన్నారు. పని,పాట లేకుండ సామాజిక జీవనం లేదని అన్నారు. సిటీకళాశాల(పాతబస్తీ) తెలుగు శాఖ ఆధ్వర్యంలో "పాట నా చిరునామా" శీర్షికన ఆన్‌లైన్‌లో తెలుగు సదస్సు జరిగింది.సామాజిక చైతన్యానికి, ప్రజా సమస్యలపరిష్కారానికి పాటలు ఉత్తేజ కరమైన స్ఫూర్తివంతమైన ఆయుధం అన్నారు. పాట రాసేందుకు కవి పడే శ్రమ, మేధోమథనం గొప్పదని అన్నారు.విద్య సమాజానికి దుక్పాది అన్నారు.విద్యావంతమైన సమాజం ప్రగతిశీల జీవనాన్ని భవితను సాధి స్తుందని సుద్దాల అశోక్ తేజా అన్నారు. 'పాట నా చిరునామా అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిటీ కాలేజీ ప్రిన్సి పాల్ పి.బాలభాస్కర్, వైస్.ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువ్‌దత్‌శుక్లా, డాక్టర్ కోయి కోటేశ్వరరావు,డా.జే.నీరజ,అవధానం సుజాత, తెలుగు శాఖ విద్యార్థులు

# సకల కళలకు శ్రమ పునాది

**నవతెలంగాణ-కల్చరల్**



సకల కళలకు పునాది శ్రమ అని, పాట శ్రమ శక్తి గర్భం నుంచి ఆవిర్భవించిందని ప్రముఖ గీత రచయిత, సుద్దాల అశోక్‌తేజ అన్నారు. సిటీ కాలేజీ తెలుగుశాఖ ఆధ్వర్యంలో జూమ్ సామాజిక మాధ్యమ వేదికగా 'పాట నా చిరునామా' శీర్షికన సుద్దాల అశోక తేజ మాట్లాడారు. మహాకవి కాళిదాసు భావుకత శ్రమ జీవుల పాటలోనూ ప్రస్ఫుటిస్తుందన్నారు. ప్రజా కవులు ఉద్యమాల నేపథ్యంలో గంగా ప్రవాహ తరంగంలా పాటలను రాశారని సోదాహరణంగా వివరించారు. పని పాటలే సమాజానికి ఊపిరి లాంటివన్నారు. విద్య శాస్త్రవేతలను, విద్యావేత్తలను తయారుచేస్తే సాహిత్యం ఉత్తమ పౌరులను సమాజానికి అందిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్

## సకల కళలకు శ్రమ పునాది :
## గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

సకల కళలకు పునాది శ్రమ... పాట శ్రమశక్తి గర్భసంచిలో నుంచి ఆవిర్భవించిందని ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. సిటీ కాలేజీ తెలుగు శాఖ అధ్వర్యంలో జూమ్ సామాజిక మాధ్యమం వేదికగా పాట నా చిరునామా శీర్షికన సుద్దాల అశోక తేజ మాట్లాడారు. మహాకవి కాళిదాసు భావుకత శ్రమ జీవుల పాటలోనూ ప్రస్ఫుటిస్తుందన్నారు. ఉద్యమాల నేపథ్యంలో ప్రజా కవులు గంగా ప్రవాహ తరంగంలా పాటలను రాసారని సోదాహరణంగా వివరించారు. పని పాటలే సమాజానికి ఉచ్వాస నిచ్వాసలన్నారు. విద్య. శాస్త్రవేతలను, విద్యా వేత్తలను తయారు చేస్తే, సాహిత్యం ఉత్తమ పౌరులను సమాజానికి అందిస్తుందని అన్నారు. ప్రతి రెండవ శనివారం కవులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ తెలిపారు. డాక్టర్ సీతారాం, డాక్టర్ విప్లవ్ దత్‌లు అశోక్ తేజను పరిచయం చేసారు. డాక్టర్ నీరజ, డాక్టర్ కోయ కోటేశ్వరరావు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి Sun, 11 July 2021
epaper.prajasakti.co

## విశ్వంలో సకల కళలకు
## శ్రమ గర్భసంచి వంటిది: సుద్దాల అశోక్ తేజ

**దార్శినార్, జూలై 10 (ఆంధ్రజ్యోతి):** విశ్వంలోని సకల కళలకు శ్రమ గర్భసంచి వంటిదని ప్రముఖ ప్రజా కవి, సుప్రసిద్ధ గాయకులు సుద్దాల అశోక్ తేజ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్వర్యంలో శనివారం జరిగిన 'పాట - నా చిరునామా' అనే అంతర్జాల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ తేజ మాట్లాడారు. నిరంతర శ్రమలో భాగంగా సుస్థిరమైన, చమత్కార సుందరమైన ఊహా శక్తితో జానపదులు పాటను అల్లుకున్నారని చెప్పారు. కాళిదాసు వంటి మహా కవులలో కనిపించని భావుకత కష్టజీవుల మాటలలో పరిమళిస్తుందని అశోక్ తేజ సోదాహరణంగా వివరించారు. పనిపాటలే సమాజానికి ఉచ్ఛ్వాస నిశ్వాసలని అన్నారు. బిడ్డను ప్రసవించబోయే ముందు తల్లి పురుటి నొప్పులు పడినట్టుగా పాట రాయబోయే ముందు కవి కూడా ప్రసవ వేదన అనుభవిస్తాడని ఆయన వివరించారు. విద్యా శాస్త్రవేత్తలను, జ్ఞానవంతులను, మేధావులను తయారు చేస్తే, సాహిత్యం ఉత్తమ పౌరులను, ఉన్నత పదవులను సృష్టిస్తుందని అన్నారు. సందర్భానుసారంగా తన పాటలను ఉదాహరిస్తూ, ఉత్తేజభరితంగా గానం చేస్తూ సాగిన అశోక్ తేజ ప్రసంగం అధ్యాపకులను, విద్యార్థులను, సాహితీవేత్తలను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.బాలభాస్కర్ మాట్లాడుతూ ప్రతి నెలా రెండో శనివారం పాట నా చిరునామా అనే కార్యక్రమాన్ని సంవత్సరం పాటు నిర్వహిస్తామని, ప్రజా వాగ్గేయకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకుడు డాక్టర్ సీతారాం గౌరవ అతిథిగా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్‌దత్ శుక్లా, గౌరవ అతిథిగా పాల్గొని అశోక్ తేజ పాటల విశిష్టతను తెలియజేశారు. తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ జె.నీరజ, డాక్టర్ కోహి కోయి కోటేశ్వర్‌రావు, సమన్వయ కర్తలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సహాయాచార్యులు అవధానం సుజాత, విద్యార్థులు రిషి, నందిని, గిరీష్, సాయి దివ్య తదితరులు తమ స్పందన తెలియజేశారు. కళాశాల విద్యార్థులు, ఆచార్యులు, సుప్రసిద్ధ సాహితీవేత్తలతోపాటు విదేశీ విద్యార్థులు కూడా ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నారు.

ప్రభుత్వ సిటీ కళాశాల (A), నయాపూల్, హైదరాబాదు

# పాట నా చిరునామా-2

ప్రజాకవుల మాట-పాట

ముఖ్య అతిథి



ప్రకృతి కవి

## శ్రీ జయరాజు

14.08.2021

ఉ.11.00 గం

944 321 2345

123456

అధ్యక్షులు

**డా.పి.బాల భాస్కర్**

ప్రిన్సిపాల్, ప్రభుత్వ సిటీ కళాశాల (A)

పాలక మండలి సభ్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథి

**డా.ఇ.యాదయ్య**

సహాయ ఆచార్యులు

రసాయన శాస్త్ర విభాగం

ప్రభుత్వ సిటీ కళాశాల (A)

గౌరవ అతిథి

**డా.బెల్లి యాదయ్య**

ప్రిన్సిపాల్ (FAC)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల,

రామన్నపేట

నిర్వహణ

తెలుగు శాఖ

సమన్వయం

డా.కోయి కోటేశ్వర రావు

డా.జె.నీరజ

సహకారం

ఏ.సుజాత

ఎన్.అనంత లక్ష్మి

బి.కేథరీన

సుజాత అజ్మీర

డా.పి.కమలా సుధారాణి



**Jayaraju rendering the lyrics penned by him**





# Press Coverage

నవతెలంగాణ

## పాటకు, ప్రకృతికి అవినాభావ సంబంధం

**నవతెలంగాణ-కల్చరల్**




పాటకు, ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని ప్రజా వాగ్గేయకారుడు జయరాజ్ అన్నారు. తన పాటలు ఎక్కువ గా ప్రకృతితో ముడిపడి వు వున్నాయన్నారు. ప్రభుత్వ సిటీ కాలేజీ ప్రతినెలా నిర్వహిస్తున్న 'పాట- నా చిరునామా' కార్యక్రమంలో భాగంగా జయరాజ్ అంతర్జాల వేదికగా శనివారం మాట్లాడారు. ప్రకృతి మానవ మనుగడకు ఆధారభూతమని, వాతావరణ కాలుష్యం పట్ల భావితరం వారిలో అవగాహన కల్పించాలన్నారు. నీరు, గాలి, ప్రకృతి సంపదలని వీటిని కాపాడుకోవాలని తాను పాటల రూపంలో ప్రజలను చైతన్యపరుస్తున్నానని తెలిపారు. తన పాట జన సామాన్యం కోసమేకాని పండితు లకు కాదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ అధ్యక్షత వహించగా డాక్టర్ బి. యాదయ్య, డాక్టర్ ఏ.యాదయ్య, డాక్టర్ శశిధర్ పాల్గొని జయరాజ్ పాటలను విశ్లేషించారు. డాక్టర్ నీరజ, డాక్టర్ కోయి కోటేశ్వరరావు కార్యక్రమాన్ని నిర్వహించారు

## పాటకు ప్రకృతికి అవినాభావ సంబంధం

**ప్రజాశక్తి -కల్చరల్**



పాటకు ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని ప్రజా వాగ్గేయకారుడు జయరాజ్ అన్నారు. తన పాటలు ఎక్కువగా ప్రకృతితో ముడిపడి ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ సిటీ కాలేజీ ప్రతినెలా నిర్వహిస్తున్న 'పాట- నా చిరునామా' కార్యక్రమంలో భాగంగా జయరాజ్ అంతర్జాల వేదికగా శనివారం మాట్లాడారు. ప్రకృతి మానవ మనుగడకు ఆధారభూతమని, వాతావరణ కాలుష్యం పట్ల భావి తరం వారిలో అవగాహన కల్పించాలన్నారు. నీరు, గాలి, ప్రకృతి సంపదలని, వీటిని కాపాడుకోవాలని తాను పాటల రూపంలో ప్రజలను చైతన్యపరుస్తున్నానని తెలిపారు. తన పాట జన సామాన్యం కోసమేకాని పండితులకు కాదన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాల భాస్కర్ అధ్యక్షత వహించగా డాక్టర్ బి. యాదయ్య, డాక్టర్ ఏ.యాదయ్య, డాక్టర్ శశిధర్, పాల్గొని జయరాజ్ పాటలను విశ్లేషించారు. డాక్టర్ నీరజ, డాక్టర్ కోయి కోటేశ్వర రావు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ సిటీ కళాశాల (A), నయాపూల్, హైదరాబాదు

# పాట నా చిరునామా-3

ప్రజాకవుల మాట-పాట

ముఖ్య అతిథి



ప్రజాకవి

## శ్రీ అంబటి వెంకన్న

18.09.2021
ఉ.11.00 గం

846 7867 1943
435997

అధ్యక్షులు

**డా.పి.బాల భాస్కర్**

ప్రిన్సిపాల్. ప్రభుత్వ సిటీ కళాశాల (A)
పాలక మండలి సభ్యులు. ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథి

**డా.జెవిఎస్ మల్లికార్జున్**

అసోసియేట్ ప్రొఫెసర్
ఆంగ్ల విభాగం
ప్రభుత్వ సిటీ కళాశాల (A)

గౌరవ అతిథి

**డా.తండు కృష్ణకౌండిన్య**

తెలుగు సహాయ ఆచార్యులు
నాగార్జున డిగ్రీ కళాశాల (A),
నల్గొండ

నిర్వహణ
తెలుగు శాఖ

సమన్వయం

డా.కోయి కోటేశ్వర రావు
డా.జె.నీరజ

సహకారం

ఏ.సుజాత
ఎన్.అనంత లక్ష్మి
బి.కేథరీన
సుజాత అజ్మీర
డా.పి.కమలా సుధారాణి




# Ambati Venkanna on his journey as Poet

